ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జార్ఖండ్ , గుజరాత్, ఒడిశాలో పర్యటిస్తారు. జార్ఖండ్‌లో ఈరోజు 6 వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు.
2. రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణలో పట్టుబడ్డ 206 మంది యుద్ధ ఖైదీలను పరస్పరం బదిలీ చేసుకున్నాయి.
3. ఛత్తీస్ గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. గతరాత్రి బ్రస్సెల్స్ లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో భారత జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా 87.86 మీటర్ల బెస్ట్ త్రోతో రెండో స్థానంలో నిలిచారు.

**PM - JHARKHAND, GUJARAT AND ODISHA:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జార్ఖండ్, గుజరాత్, ఒడిశాలో పర్యటిస్తారు. ఈరోజు జార్ఖండ్‌లో టాటానగర్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లో టాటానగర్-పాట్నా వందే భారత్ రైలుతో సహా ఆరు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. 660 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి , జాతికి అంకితం చేస్తారు. టాటానగర్‌లో 20 వేల మంది ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ లబ్ధిదారులకు మంజూరు లేఖలను కూడా మోదీ పంపిణీ చే స్తారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ , అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, జార్ఖండ్ బీజేపీ అధ్యక్షుడు బాబులాల్ మరాండీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 46 వేల మంది లబ్ధిదారులకు కొత్తగా నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమం కూడా జరుగుతుందని చౌహాన్ తెలిపారు. ఈ మూడింటిలో భాగల్పూర్ , గయా, రూర్కెలా నుండి కోల్‌కతా వరకు ఉండే రైల్వే సర్వీసులు ఉన్నాయి. టాటానగర్- పాట్నా వందే భారత్‌లో ప్రయాణిం చే పిల్లలతో మోదీ సంభాషి స్తారు. అత్యాధునిక వందే భారత్ రైళ్లు ఈ మార్గాల్లో అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి. ఈ రైళ్లు దేవగఢ్ లోని బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం , బీహార్‌లోని బోధగయ , కాళీఘాట్, కోల్‌కతాలోని బేలూర్ మఠం వంటి పుణ్యక్షేత్రాలకు

వేగవంతమైన ప్రయాణ మార్గం ద్వారా ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పెంచుతాయి. అనంతరం జంషెడ్‌పూర్‌లోని గోపాల్ మైదాన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు. సమావేశానికి ముందు వోల్టాస్ రౌండ్ నుంచి రోడ్ షో నిర్వహిస్తారు. రేపు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో "**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**" లబ్ధిదారులతో మోదీ సంభాషిస్తారు. **NSD**

**KERALA ONAM :** కేరళ రాష్ట్రంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవంగా జరుపుకునే ఓనం పర్వదినాల పరంపరలో ఈరోజు తిరుఓనంను ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మలయాళీలు మతాలకు అతీతంగా ఈ పర్వదినాన్ని నిర్వహించుకుంటున్నారు. **NSD**

**PREZ, PM-ONAM :** తిరుఓనం పర్వదిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కేరళ రాష్ట్ర సాంస్కృతిక, వారసత్వ, సంప్రదాయాలను జరుపుకోవడానికి ఓనం ఒక సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. దేశానికి ఆహారం అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న రైతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు ఓనం పర్వదినం ప్రజలను ప్రోత్సహిస్తుందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ప్రజలు సుఖసంతోషాలతో ఓనం పర్వదినాన్ని జరుపుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షించారు. శాంతి, సౌభాగ్యాలు, సంక్షేమం ప్రతి ఒక్కరికి అందాలన్న ఆకాంక్షను సామాజిక మాధ్యమం ద్వారా మోదీ వ్యక్తం చేశారు. అద్భుతమైన సాంస్కృతిక వారసత్వాన్ని ఓనం పండుగ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. **NSD**

**PM-ENGINEERS DAY :** ఈరోజు దేశవ్యాప్తంగా ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రంగాల్లో సవాళ్లను ఎదుర్కోవడంలో ఇంజనీర్ల పాత్ర ప్రధానమైనదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దేశ ప్రగతిలో ఇంజనీర్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ప్రధానమంత్రి నివాళి అర్పించారు. ఇంజనీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య సేవలు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. **NSD**

**DOORDARSHAN :** దూరదర్శన్ ఈరోజుతో 65 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసు కుంటోంది. 1959 సెప్టెంబర్ 15న స్థాపితమైన దూరదర్శన్ భారతదేశ ప్రసార శకానికి నాంది పలికింది. నాటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తొలి ప్రసారాన్ని ఆ రోజు ప్రారంభించారు. నేడు దూరదర్శన్ స్టూడియోలు , ట్రాన్స్‌మిటర్‌ల

విస్తారమైన నెట్‌వర్క్‌తో భారతదేశపు అతిపెద్ద ప్రసార సంస్థగా ఉంది. టెలివిజన్ , ఆన్‌లైన్, మొబైల్ సేవలను అందిస్తోంది. మెట్రోపాలిటన్ ప్రాంతలతోపాటు గ్రామీణ ప్రజలకు కూడా చేరువైన దూరదర్శన్ అంతర్జాతీయ ప్రేక్షకులను కూడా చేరుతోంది. దూరదర్శన్ తరతరాల ప్రజలకు విభిన్న అంశాలను అందించింది. అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. పరిమిత వనరులు , సాంకేతికత ఉన్నప్పటికీ రామాయణం , మహాభారతం, హమ్ లోగ్, బునియాద్, మాల్గుడి డేస్, ఉడాన్ వంటి కార్యక్రమాలను దూరదర్శన్ అందజేసింది. నాణ్యతలో ఉన్నత స్థాయిలో నిలిచింది. **NSD**

**RUSSIA-UKRAINE PRISONERS :** రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణల్లో పట్టుబడ్డ 206 మంది యుద్ధ ఖైదీలను పరస్పరం బదిలీ చేసుకున్నాయి. కుర్స్క్ ప్రాంతంలో ఖైదీలుగా ఉన్న మొత్తం 103 మంది రష్యన్ సైనికులను విడుదల చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. బదులుగా 103 మంది ఉక్రేనియన్ యుద్ధ ఖైదీలను విడుదల చేశారు. ఈ పరస్పర బదిలీలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్యవర్తిత్వం వహించిందని రష్యన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. 21 మంది అధికారులతో సహా మొత్తం 103 మంది ఉక్రెయిన్ సైనిక దళాల సిబ్బందిని విడుదల చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్ స్కీ తెలిపారు. మార్పిడి చేసుకున్న రష్యన్ సైనికులందరూ బెలారస్‌లో ఉన్నారని , అక్కడ వారికి అవసరమైన సహాయం అందిస్తున్నట్టు మీడియా వర్గాలు పేర్కొన్నాయి. యుఎఇ మధ్యవర్తిత్వం వహించిన మార్పిడి ఒప్పందంలో రష్యా, ఉక్రెయిన్ 115 మంది యుద్ధ ఖైదీలను మార్చుకున్న మూడు వారాల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. **NSD**

**I&B MINISTRY - IFFI :** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ "బెస్ట్ డెబ్యూ ఇండియన్ ఫిల్మ్ సెక్షన్ 2024" పేరుతో యువ చిత్రనిర్మాతల కోసం భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 2024లో భాగంగా కొత్త విభాగాన్ని ఏర్పాటు చేసింది. 55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నవంబర్ 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గోవాలో జరుగుతుంది. ఈ విభాగం ద్వారా భారతీయ యువతరం నిర్మించే తొలి చిత్రాలపై దృష్టి పెడతారు. దేశవ్యాప్తంగా విభిన్న కథనాలు, సినిమా శైలీలను ప్రదర్శిస్తారు. ఈ ఎంపికలో యువ చిత్రనిర్మాతల సృజనాత్మక దృక్పథాన్ని , విశిష్టమైన కథను చెప్పే విధానాలకు ప్రాధాన్యత ఇస్తారు. కొత్త ప్రతిభకు వేదికను అందిస్తారు. వర్ధమాన దర్శకుల పనితీరును ఈ ఉత్సవం ప్రతిబింబిస్తుంది. ఉత్తమ తొలి భారతీయ చలనచిత్ర విభాగంలో గరిష్టంగా ఐదు తొలి చలనచిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తారు. "బెస్ట్ డెబ్యూ ఇండియన్ ఫిల్మ్ విభాగంలో పాల్గొనేందుకు ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. **NSD**

**CBI - SANDIP GHOSH :** పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసులో RG కర్ వైద్యకళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ , తాలా పోలీస్ స్టేషన్ పూర్వ ఇన్ ఛార్జి అధికారి అభిజిత్ మొండల్‌లను సీబీఐ అరెస్టు చేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం , దర్యాప్తును తప్పుదారి పట్టించడం మొదలైన ఆరోపణలపై వారిని నిన్న అరెస్టు చేశారు. మరో ఇద్దరు కోల్‌కతా పోలీసు అధికారులు సీబీఐ పరిశీలనలో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి తాలా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా దర్యాప్తు సంస్థ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఐఆర్ నమోదులో అసాధారణ జాప్యం చేయడంలో సందీప్ ఘోష్ ప్రమేయం ఉందని భావిస్తున్నారు. ఆగస్టు 9 ఉదయం ట్రైనీ డాక్టర్ మృతదేహం లభ్యం కాగా అసహజ మరణం కేసును ఎఫ్ఐఆర్‌గా మార్చేందుకు పోలీసులు 12 గంటలకు పైగా సమయం తీసుకున్నారు. గతంలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో ప్రత్యేక విచారణలో ఘోష్‌ను సీబీఐ అరెస్టు చేసింది. **NSD**

**IMD-RAINFALL :** ఛత్తీస్ గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆ రాష్ట్రాలకు ఈరోజు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆ రాష్ట్రాలతో పాటు తూర్పు మధ్యప్రదేశ్ కు కూడా రేపు రెడ్ అలర్ట్ జారీ అయ్యింది. ఛత్తీస్ గఢ్, జార్ఖండ్, తూర్పు మధ్యప్రదేశ్, బిహార్, ఒడిశాలలో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో అక్కడకక్కడ భారీ వర్షాలు పడవచ్చని తెలియజేసింది. **NSD**

**NEERAJ CHOPRA :** గతరాత్రి బ్రస్సెల్స్ లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో భారత జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా 87.86 మీటర్ల బెస్ట్ త్రోతో రెండో స్థానంలో నిలిచారు. నీరజ్ కేవలం 1 సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయారు. పారిస్ ఒలింపిక్స్ లో కాంస్య పతక విజేత అండర్సన్ పీటర్స్ 87.87 మీటర్ల దూరం ఈటెను విసిరి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ తన అత్యుత్తమ ప్రయత్నంతో 85.97 మీటర్లతో మూడో స్థానంలో నిలిచారు. **NSD**

**CHESS OLYMPIAD - ROUND 4:** బుడాపెస్ట్ లో ఈరోజు జరిగే ఐదో రౌండ్ చెస్ ఒలింపియాడ్ లో మహిళల జట్టు కజకిస్థాన్‌తో తల పడుతుంది. ఒలింపియాడ్‌లో ఏడు రౌండ్లు మిగిలి ఉన్నాయి. నిన్న జరిగిన చెస్ ఒలింపియాడ్ నాల్గవ రౌండ్‌లో మహిళల విభాగాలలో భారత జట్లు విజయం సాధించాయి. ప్రారంభ విభాగంలో భారత జట్టు సెర్బియాపై విజయం సాధించగా , మహిళల జట్టు ఫ్రాన్స్ పై విజయం సాధించింది.

మహిళల పోటీలో డీమంటే కార్నెట్‌ను ద్రోణవల్లి హారిక, ఓడించారు. సోఫీ మిలియట్ తో పోటీని R. వైశాలిని డ్రాగా ముగించారు. హెజాజిపూర్‌పై దివ్య దేశ్‌ముఖ్ మిత్ర నాల్గవ విజయం సాధిం చారు. అంతకుముందు బెన్‌మెస్‌బాను తైనా సచ్‌దేవ్ నటాచా ఓడించారు. **NSD**

**PM - JHARKHAND, GUJARAT AND ODISHA:**Prime Minister Narendra Modi will be on a three-day visit to Jharkhand, Gujarat and Odisha beginning today. Mr Modi will travel to Jharkhand today and flag off six Vande Bharat trains including Tatanagar-Patna Vande Bharat train at Tatanagar Junction Railway Station. He will also lay the foundation stone and dedicate various Railway Projects worth more than 660 crore rupees to the nation. Mr Modi will also distribute sanction letters to 20 thousand Pradhan Mantri Awas Yojana- Gramin beneficiaries in Tatanagar. Union Minister Shivraj Singh Chouhan, Assam Chief Minister Himanta Biswa Sarma and Jharkhand BJP Chief Babulal Marandi will be present on the occasion. Mr Chouhan said, Prime Minister will also transfer more than five crore rupees directly to the bank accounts of the beneficiaries through a single click. Mr. Chouhan added that a housewarming ceremony for the newly constructed houses of 46,000 beneficiaries will also be held. Prime Minister Narendra Modi will flagg off Tatanagar - Patna Vande Bharat train in a grand and colourful ceremony at Tatanagar railway station. Through virtual mode Mr Modi will flagg off the remaining five Vande Bharat trains. Among these three trains are from Bhagalpur, Gaya and Rourkela to Kolkata. While remaining two trains are from Deoghar to Varanasi and Brahmapur to Tatanagar railway station. Mr Modi will interact with travelling children of Tatanagar- Patna Vande Bharat.The state-of the art Vande Bharat trains will improve connectivity on these routes.These trains will boost religious tourism in the region by faster mode of commute to the pilgrimage sites like Baidyanath Dham in Deoghar,Kashi Vishwanath temple in Varanasi,Bodhgaya in Bihar , Kalighat and Belur Math in Kolkata. Prime Minister is scheduled to address a public meeting at Gopal Maidan in Jamshedpur. Ahead of the meeting , the Prime Minister will hold 1.5 km road show from Voltas Round. about to Gopal Maidan.Krishna Kumar Lal, Aakashwani Samachar, Jamshedpur Tomorrow, Prime Minister will interact with the beneficiaries of PM Surya Ghar Muft Bijli Yojana in Gandhinagar, Gujarat. Mr Modi will inaugurate the 4th Global Renewable Energy Investor's Meet and Expo (RE-INVEST) at Mahatma Mandir in Gandhinagar. Prime Minister will also inaugurate Ahmedabad Metro Rail Project and take a Metro ride from Section 1 Metro Station till GIFT City Metro station. In the evening, Mr Modi will inaugurate and lay the foundation stone of multiple development projects worth more than eight thousand crore rupees in Ahmedabad.On Tuesday, Prime Minister will travel to Odisha. He will interact with the beneficiaries of Pradhan Mantri Awas Yojana - Urban. Mr Modi will also lay the foundation stone and dedicate to the nation various development projects worth more than three thousand 800 crore rupees in Bhubaneswar, Odisha.

**DOORDARSHAN:** Doordarshan completes 65 years of its glorious journey today. Established on 15th September 1959, Doordarshan marked the beginning of India's broadcasting era. The then President, Rajendra Prasad, inaugurated the first broadcast on that day. Today, Doordarshan remains India's largest broadcasting entity, with a vast network of studios and transmitters. It provides television, online, and mobile services, reaching both metropolitan and regional areas, as well as international audience. Doordarshan has delivered content to generations and continues to play a vital role in creating awareness. Despite limited resources and technology, shows like Ramayana, Mahabharat, Hum Log, Buniyaad, Malgudi Days, and Udaan set a benchmark for quality content.

**CBI - SANDIP GHOSH :** In West Bengal, Central Bureau of Investigation (CBI) has arrested former principal of RG Kar Medical College and Hospital Sandip Ghosh and former Officer-in-Charge of Tala Police Station Abhijit Mondal in connection with the rape and murder of a Kolkata doctor. They were arrested yesterday on charges of tampering with evidences and misleading the probe, which is being

carried out into the gruesome incident at the state-run hospital last month. Two more Kolkata Police officials are under the CBI scanner. The probe agency is also questioning a Sub-Inspector of Tala Police Station regarding the case. Sandip Ghosh is accused of being involved in causing considerable delay in registration of FIR. While the trainee doctor's body was found on the morning of August 9, the police took over 12 hours to convert the case of unnatural death into an FIR. Earlier, Ghosh was arrested by the CBI in a separate probe related to financial irregularities.

**PREZ ONAM :** President Droupadi Murmu has extended her greetings to the citizens on the occasion of Onam. In her message, the President said Onam is an occasion to celebrate the rich cultural heritage and traditions of Kerala. The President said that this festival marks the harvesting of crops and is a time to celebrate the cultural heritage and traditions of Kerala. She also expressed gratitude to farmers who work tirelessly to feed the nation. President Murmu said, the festival of prosperity also encourages people to promote social harmony. Prime Minister Narendra Modi has conveyed his greeting on the occasion of Onam. In a social media post, Prime Minister wished everyone a joyous Onam. He wished peace, prosperity and wellness all over. Mr Modi highlighted that Oanm celebrates the glorious culture of Kerala and is marked enthusiastically by the Malayali community all over the world.

**PM-ENGINEERS DAY:** Prime Minister Narendra Modi has extended his greetings on the Engineers' Day today. In a social media post, Prime Minister recognized the significant contributions of engineers in advancing progress, innovation, and addressing critical challenges across various fields. He also paid tribute to Sir M. Visvesvaraya, emphasizing that his renowned contributions to engineering continue to inspire. Additionally, the Prime Minister shared a video commemorating Engineers' Day.

**IMD-RAINFALL :** India Meteorological Department (IMD) has issued a red alert for extremely heavy rainfall in parts of Chhattisgarh and Jharkhand today. A similar alert has been issued for East Madhya Pradesh for tomorrow. According to the IMD, very heavy rainfall is also expected in East Madhya Pradesh, Bihar, and Odisha. Additionally, parts of Nagaland, Manipur, Mizoram, and Tripura will experience heavy rainfall. The IMD reports that the deep depression over Gangetic West Bengal is anticipated to move slowly westward across the region and maintain its intensity as a deep depression until the afternoon. The IMD, predicts a moderate risk of flash floods in several watersheds and neighborhoods in Bihar, Odisha, Gangetic West Bengal, and Jharkhand. The department advises fishermen not to venture into the northern Bay of Bengal and along the coasts of Bangladesh, West Bengal, and Odisha until tomorrow morning.

**I&B MINISTRY - IFFI :** Information and Broadcasting Ministry has instituted a new section as part of the International Film Festival of India (IFFI) 2024 for young filmmakers called the "Best Debut Indian Film Section 2024." The 55th IFFI is slated to be held in Goa from November 20th to 28th. Through this section, IFFI will also focus on Indian debut films, showcasing a diverse range of narratives and cinematic styles from across the country. These selections will highlight the creative vision and unique storytelling approaches of young filmmakers, providing a platform for new talent and showcasing the work of emerging directors. A maximum of five debut feature films will be selected and shown in the Best Debut Indian Film Section. Entries for the "Best Debut Indian Film Section" are open now, with September 23rd as the deadline for submission.

**NEERAJ CHOPRA :** Ace Indian javelin throw athlete Neeraj Chopra finished at second position in Brussels with a best throw of 87.86m at the Diamond League Final last night. Neeraj missed out the top spot by just 1cm margin. Paris Olympics bronze medallist Anderson Peters hurled the spear to a distance of 87.87m to claim the top position. Meanwhile, Julian Weber of Germany with his best

attempt of 85.97m, finished third. Neeraj finished as runner-up in the Diamond League for the second year in a row. Back in 2023, Neeraj had fallen short of defending his Diamond Trophy, after losing to Czech Republic's Jakub Vadlejch. In that event, Neeraj had thrown 83.80m, while Vadlejch had won the title with 84.24m.

**RUSSIA-UKRAINE PRISONERS :** Russia and Ukraine have exchanged 206 prisoners of war who were captured during their ongoing conflict. Russian Defence Ministry said that a total of 103 Russian servicemen who were taken prisoner in Kursk region have been released. In exchange, 103 Ukrainian prisoners of war have been transferred. The Ministry said that the United Arab Emirates mediated efforts for the exchange. Ukrainian President Volodymyr Zelensky said that a total of 103 Ukrainian military troops, including 21 officers, were released. According to the media, all the exchanged Russian soldiers are in Belarus where they are provided necessary assistance. The announcement came just three weeks after Russia and Ukraine swapped 115 prisoners of war each in an exchange deal was also mediated by the UAE.

**CHESS OLYMPIAD - ROUND 4:** In the Chess Olympiad 2024, the Indian teams in both the open and women's sections achieved impressive 3.5-0.5 victories in the fourth round held in Budapest yesterday. In the open section, the Indian team defeated Serbia, while the women's team triumphed over France. In the women’s team, Harika Dronavalli on board one defeated Deimante Cornette. On board two, R. Vaishali was held to a draw by Sophie Milliet. Meanwhile, on board three, Divya Deshmukh secured her fourth win of the Olympiad against Mitra Hejazipour. Earlier, Taina Sachdev had defeated Natacha Benmesbah. The women’s team will face Kazakhstan in the fifth round today. Seven rounds remain in the Olympiad.